సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శనివారం | 6 జనవరి 2024 | పేజీలు 8

# పెంచిన పింఛన్లు ఓ చారిత్రాత్మకం

- పేదవారు కూడా పెత్తందారుల వలె అభివృద్ధి చెందాలన్న జగన్ కాంచ
- అవ్వ తాతల బ్రతుకులకు పెన్షన్ భరోసా
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు -డిప్యూటీ సీఎం




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్ల కార్యక్రమం ఓ చారిత్రాత్మకమైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి అభివర్ణించారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో శుక్రవారం పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడు పెత్తందారుగా ఎదగాలన్న సంకల్పంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలుపరుస్తున్నారని ఆయన అన్నారు. అవ్వ తాతలు బ్రతుకుల కోసం పెంచిన పెన్షన్లు భరోసా కల్పిస్తాయని ఆయన అన్నారు. పాదయాత్రలో 2000 రూపాయల నుండి 3000 రూపాయలు పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని చేపడతామని చెప్పినట్లుగానే చేసి చూపించడం జరిగిందన్నారు. పేద ప్రజల బాగోగుల గురించి ఆలోచించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కులాలు మతాలు పార్టీలు చూడకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని డిప్యూటీ సీఎం అన్నారు. వెదురుకుప్పం మండలంలో డిగ్రీ కళాశాలను మంజూరు చేపించడం జరిగిందన్నారు. 2019 సంవత్సరము నుండి వెదురు మండలంలో 8151 మందికి పెన్షన్లు అందుతుండగా ప్రస్తుతం అదనంగా 141 మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒకటో తేదీ నాటికి టం చన్ గా లబ్ధిదారులు పెన్షన్లను తీసుకోవడం వైసీపీ ప్రభుత్వంలోనే సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసిల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, ఎంపీపీ నాగరాణిస్థానిక సర్పంచ్ శిల్ప, జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి హేమ సుందర్ రెడ్డి, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



- జనవరి 22న అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు పంపిస్తాం
- శ్రీనివాస దివ్యానుగ్రహ హెూమంలో పాల్గొనే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తాం

ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో

# ధార్మిక సదస్సు నిర్వహిస్తాం

**తిరుమల, మేజర్‌న్యూస్:** సనాతన హైందవ ధర్మ ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులతో ధార్మిక సంస్థలతో సదస్సు నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన డయల్ యువర్ ఈవో పాల్గొని భక్తులు ఫోన్ లైన్ లో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ మిగతా 2 లో

కల్లూరు ఘాట్ రోడ్ లో ఉన్న మలుపులే

# ప్రమాదాలకు కారణం

- కనీసం ఘాట్ రోడ్ మార్గంలో మలుపుల్లో ప్రమాద సూచికలు మరిచిన ఎన్ హెచ్ అధికారులు
- ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వాహనదారులుకల్లూరు మేజర్ న్యూస్..



**కల్లూరు మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలో కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ వ్యాపార పరంగా నానాటికి అభివృద్ధి చెందుతున్నది. చిత్తూరు హైదరాబాద్ జాతీయ రహదారి మార్గంలో కల్లూరు గాడ్ సెక్షన్ నందు పలుమలుపులు ఉన్నాయి. రోడ్డు నిర్మాణం చేపట్టి పలు సంవత్సరాలు అవుతున్న కల్లూరు ఘాట్లో మలుపుల్లో ఎన్ హెచ్ అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు అదుపు దప్పి, వాహనాలు ఢీకొని రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. చిత్తూరు హైదరాబాద్ కల్లూ రు మీదుగా ప్రతిరోజు వందలాదిగా వాహనాలు వెళు తుంటాయి. ఈ నేపథ్యంలో రాత్రిపూట సుధీర ప్రాంతాలకు వెళ్లే లారీలు, మిగతా 2 లో

కాలేజీ స్థలాన్ని

# కబ్జా చేయలేదు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం చెంచులక్ష్మి కాలనీకి చెందిన కొందరు గిరిజన మహిళలు తమకు 12 సంవత్సరాలుగా బాడుగ ఇళ్లల్లోనే మగ్గుతున్నామని టిడిపి మద్దతుదారులు ఆ ప్రాంతంలో స్థలాలను అమ్ముకుంటున్నారని ఆ ప్రాంతంలో తమకు కొంత స్థలాన్ని కేటాయిస్తే అందరితో కలిసి అక్కడే జీవనం సాగిస్తామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి విన్నవించుకున్నారు. వారి సమస్యను విన్న ఎమ్మెల్యే పేద ప్రజలైన మీరు అక్కడే స్థలాన్ని చూసుకొని ఇంటిని నిర్మించుకోవాలని తాను కలెక్టర్ తో మాట్లాడి మీకు వాటికి సంబంధించిన పట్టాలను అందజేసేదానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అక్కడున్న స్థలాన్ని మిగతా 2 లో



అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి

# సంక్షేమ పథకాల అమలు

- ద్వైవార్షిక లబ్ధి కింద జిల్లాలో 2,065 మందికి రూ.3.13 కోట్లు లబ్ధి
- చిత్తూరు ఎంపి రెడెప్ప



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ద్వైవార్షిక లబ్ధి కింద సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారులకు జమ చేస్తున్నారని చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. శుక్రవారం ద్వైవార్షిక నగదు లబ్ధి మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటరు బటన్ నొక్కి వర్చువల్‌గా ప్రారంభించగా జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చిత్తూరు ఎం.పి, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, మిగతా 2 లో

ముఖ్యమంత్రి కి బటన్ నొక్కడం తప్ప

# అభివృద్ధి చేతకాదు

- మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి



**పలమనేరు మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అప్పు చేసి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేతకాదు అని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి విమర్శలు చేశారు. పలమనేరు మండలంలోని కరిడిమడుగుపంచాయతీ,సాంబార్ పూరు, నలగాంపల్లి, ఎర్రపెంట కరిడిమ డుగు, జరావారిపల్లి పంచాయతీ, పి.వడ్డూరు,తెల్ల గుండ్లపల్లి, పందేరుపల్లి, జరవారిపల్లి,కాపుపల్లి దొడ్డిపల్లిలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పర్యటించారు. కరిడిమడుగు మరియు జరావారి పల్లి పంచాయతీ కేంద్రాలలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అప్పు చేసి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి జగన్ కు చేతకాదని ఆయన పేర్కొన్నారు. అమూల్ డైరీకి పాలను పోయాలని లేకుంటే ప్రభుత్వ పథకాలను కట్ చేయడంతో పాటు స్వయం సహాయక సంఘాల నుంచి తొలగిస్తామని అధికార పార్టీ వారు హెచ్చరిస్తున్నారని చాలామంది మిగతా 2 లో

# శవ రాజకీయాలు మానుకోండి

- గుండెపోటుతో మరణించిన వ్యక్తికి రాజకీయాన్ని ఆపాదించడం దౌర్భాగ్యం
- టిడిపి నేతల విమర్శలను ఖండించిన వైసీపీ శ్రేణులు



**శాంతిపురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నేతలు శవ రాజకీయాలు మానుకొని నిర్మాణాత్మకమైన రాజకీయం చేయాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టిడిపి నేతలకు సూచించారు శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి కె వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ శాంతిపురం మండల పరిధిలోని సోగడబళ్ళ గ్రామానికి చెందిన టి సర్దార్ భాష గుండెపోటు తో శుక్రవారం మరణించారని గతంలో కూడా ఆయనకు రెండుసార్లు గుండెపోటు వచ్చిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు ధృవీకరించుకొని విమర్శలు చేయాలని సూచించారు. శవ రాజకీయాలు మానుకోవాలని ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి టిడిపి నేతలకు హితవు పలికారు. చిత్తూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్సీ మిగతా 2 లో

## ముఖ్యమంత్రి కి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేతకాదు

పాడి రైతులు ఆయనకు తెలియజేశారు. దీంతో స్పందించిన ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గనేష్, నాయకులుమల్లీశ్వర్ రెడ్డి, అమరనాథ రెడ్డి , జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, పాపిరెడ్డి, గోవింద్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, మోగిలప్ప గౌడు, వరదరాజులు, మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు శివకుమారి,జనసేన నాయకులు పసుపులేటి దిలీప్, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు లతో పాటు వీకోట పలమనేరు టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు ఘాట్ రోడ్ లో ఉన్న మలుపులే ప్రమాదాలకు కారణం

బస్సులు, అత్యధిక లోడు కలిగిన వాహనాలు ఈ రహదారి పైన వెళు తుంటాయి. కల్లూరు ఘాట్ రోడ్డు మార్గంలో ప్రతినిత్యము రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణంగా జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు సైతం కల్లూరు ఘాట్ రోడ్ లో మలుపులను చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ మలుపులోనే మా కుటుంబీకులు మరణించారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు ఘాట్ రోడ్ మార్గంలో పోలీసుల సైతం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నది. ఘాట్ రోడ్ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడను ఏర్పాటు చేస్తే వాహనాలకు బ్రేకులు ఫెయిల్ అయినప్పుడు వాహనాలు ఘాట్రోడ్లో లోయలోకి వెళ్లకుండా నివారించవచ్చునని వాహన డ్రైవర్లు ఆశాభం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో ధార్మిక సదస్సు నిర్వహిస్తాం

డిసెంబరు నెలలో 19.16 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం జరిగిందని, హుండీ ద్వారా 116.73 కోట్ల రూపాయలు కానుకలు టిటిడికి లభించాయన్నారు.. మొత్తం ఒక కోటి 46 వేల లడ్డూలను భక్తులకు విక్రయించామని, 40.77 లక్షల మంది భక్తులు అన్నప్రసాదంను స్వీకరించగా, 6.87 లక్షల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించినట్లు టిటిడి ఈవో వెల్లడించారు.. అయోధ్యలో 22వ తేదీ శ్రీ రామచంద్రులవారి విగ్రహ ప్రతిష్ట, శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులకు 25 గ్రాముల బరువు గల ఒక లక్ష లడ్డూలను శ్రీవారి ప్రసాదంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.. తిరుపతిలోని అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో జరుగుతున్న శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంలో పాల్గొనే భక్తులు తిరుమలలో రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూ లైన్‌లో టికెట్ (రూ.300/-) కొనుగోలుచేసి శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామని, ధనుర్మాస కార్యక్రమాల ముగింపులో భాగంగా జనవరి 15వ తేదీ తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని పేరేడ్ మైదానంలో సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు "శ్రీ గోదా కళ్యాణం" వైభవంగా నిర్వహిస్తామన్నారు.. శ్రీవారి భక్తులు టిటిడి పేరిట ఉన్న నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకూడదనే ఉద్దేశంతో టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్ చేసుకోవాలని భక్తులను టిటిడి ఈవో కోరారు.. తిరుమలలో జనవరి 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా శ్రీవారి పార్వేట ఉత్సవం, జనవరి 25న శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి వైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలియజేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అమలు

చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జెడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్, జూలై లో, జూలై నుండి డిసెంబర్ వరకు అందించిన పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబర్, జనవరి నెలలో లబ్ది చేకూర్చడం జరుగుతున్నదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ద్వైవార్షిక లబ్ది క్రింద వై.యస్.ఆర్ ఇ.బి.సి నేస్తం క్రింద 137 మంది కి రూ. 20.55 లక్షలు, జగనన్న అమ్మ ఒడి కింద 1,343 మందికి రూ.1.90 కోట్లు, జగనన్న చేదోడు కింద 420 మందికి రూ.42 లక్షలు, వై. యస్. ఆర్ కళ్యాణమస్తు, వై. యస్. ఆర్ షాదీ తోఫా కింద 54 మందికి రూ.44.95 లక్షలు, వై. యస్. ఆర్ కాపు నేస్తం కింద 18 మందికి రూ.2.70 లక్షలు, వై. యస్. ఆర్ నేతన్న నేస్తం కింద ఒకరికి రూ.24 వేలు, వై. యస్. ఆర్ వాహన మిత్ర కింద 92 మందికి రూ.12.75 లక్షలు మొత్తం 2,065 మందికి రూ.3.13 కోట్లు లబ్ది చేకూరనుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి పిడి డిఆర్డిఎ పిడి తులసి, బిసి, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష, రాజ్యలక్ష్మి, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి, డిఈఓ విజయేంద్రరావ్, డి ఎల్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ స్థలాన్ని కబ్జా చేయలేదు

కూడా తాము చదరం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నామని మీరే దయతోల్చి మీ మనుషులు ద్వారా మాకు స్థలాన్ని శుభ్రం చేసి ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరగా వెంటనే ఎమ్మెల్యే ఆ వార్డు ఇన్చార్జి అయిన మహబూబ్బాషా అలియాస్ గోరాను పిలిచి పేద ప్రజలకు ఇచ్చే స్థలాన్ని వెంటనే క్లీన్ చేసి పెట్టాలని తెలిపారు. ఎమ్మెల్యే పేద ప్రజలకు సొంత ఇంటి స్థలాన్ని ఇస్తున్నాడని విషయం తెలుసుకున్న తెలుగుదేశం మద్దతుదారులు దాన్ని అడ్డుకొని అక్కడి స్థలాలను కాజేయాలని ఆశతో శ్రీకాళహస్తి టిడిపి నాయకుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి ఒక డ్రామాకు తెర లేపారు. అందులో భాగంగా ఈరోజు బజ్జల సుధీర్ రెడ్డి చెంచులక్ష్మి కాలనీ వద్దకు వెళ్లి ఈ స్థలాన్ని ఎమ్మెల్యే మనుషులు కాజేయాలని చూస్తున్నారని ఆ బంధాలు లేనిపోని అవాస్తవాలు, అబాండాలు వేశారు. అయితే అక్కడున్న స్థానిక మహిళలు స్థలం ఇవ్వాలని మాకు ఇక్కడ స్థలం ఎమ్మెల్యే ఇచ్చారని అందులో భాగంగానే దీన్ని చదవడం చేసుకోవడం జరిగిందని నాలుగు సంవత్సరాలుగా మా బాధలు తెలుసుకొని మీరు నేడు ఎన్నికలు వచ్చేసరికి మా దగ్గరకు వచ్చి కపట ప్రేమను చూపించడం సరికాదని హితువు పలికారు. మహిళల మాటలకు కొంగుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి నేను గెలిస్తే మీకు పట్టాలి ఇస్తానని చెప్పి అక్కడనుండి జారుకున్నాడు. ఈ సందర్భంగా వార్డు నాయకుడు గౌరవ మాట్లాడుతూ బొజ్జల సుధీర్ రెడ్డి చేతనైతే నీతిగా నిజాయితీగా రాజకీయాలు చేయాలని, రాష్ట్రంలో ఏం జరిగినా జగన్మోహన్ రెడ్డి గారు కారణం అలాగే శ్రీకాళహస్తిలో ఏం జరిగినా మధుసూదన్ రెడ్డి కారణమని చెప్పుకుంటూ తిరిగితే ఈసారి మీకు డిపాజిట్లు కూడా రావని తెలిపారు.అలాగే 2017లో తొట్టంబేడు బాలికల కళాశాలకు 2 కోట్లుతో కాంపౌండ్ వాల్ శాంక్షన్ అవ్వడం జరిగిందని కానీ నాడు మి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉన్నప్పుడు దాన్ని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. మీ మద్దతుదారులు అక్రమ కబ్జాలను ప్రోత్సహిస్తూ నాడు గోడను అడ్డుకున్ని ప్రిన్సిపల్ సుధాకర్ యాదవ్ మీద కేసు పెట్టింది మీరు కాదా. 15 నుండి 20 ప్లాట్లు మి మద్దతుదారుడు అమ్ముకుంటుంటే నువ్వు హైదరాబాదులో ఉంటూ చుట్టపోచూపుగా కాళహస్తికి వచ్చి వెళ్లేవాడివని అందుకే వారికి కబ్జాలు పర్వం మీకు తెలియదేమో శ్రీకాళహస్తి పట్టణ ప్రజలందరికీ తెలుసు అని అందుకే మీకు 2019లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. ఫోటో రైట్ అప్ కాలేజీ స్థలం కాపాడాలని కోరుతున్న ఆ ప్రాంత ప్రజలు

## శవ రాజకీయాలు మానుకోండి

కె ఆర్ జె భరత్ సతీమణి దుర్గా భరత్ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గతంలో సోగడబళ్ళ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన టి సర్దార్ బాషా కుటుంబ సభ్యులు తమకు చీర వద్దని సున్నితంగా తిరస్కరించడంతో ఎమ్మెల్సీ సతీమణి వెనుతిరిగారని ఎంపీపీ అన్నారు. అదే గ్రామంలో మరో ముగ్గురు టీడీపీ సానుభూతిపరులకు కూడా శ్రీమతి దుర్గ చీరలు పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తే తిరస్కరించారని తెలుగుదేశం పార్టీ నేతలు గుర్తించాలని అన్నారు. కానీ ఆ టిడిపి సానుభూతిపరులకు సర్దార్ భాషాకు పింఛన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తున్న సంగతిని గుర్తించాలన్నారు. అనవసరమైన రాద్ధాంతం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఉనికి కోల్పోతున్న తరుణంలో ఇలాంటి నీచమైన రాజకీయాలకు ఒడిగట్టడం టిడిపి నేతలకు తగదన్నారు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం ఆ పార్టీ నేతలు చేస్తున్నారని విమర్శించారు.ఇటీవల కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆ పార్టీ బాధ్యతలు తీసుకున్న తర్వాతనే ఇలాంటి రాజకీయాలు మొదలయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాట్లాడుతూ కేవలం 3000 రూపాయల పెన్షన్ ఇవ్వని కారణంగానే కోసం గుండెపోటుతో మరణించారని అవాస్తవాలు చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం టిడిపి నేతలు చేస్తున్నారని ఖండించారు. వాస్తవానికి మూడు వేల పెన్షన్ పెంచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎనిమిదో తేదీ వరకు ఆ పెన్షన్ పంపిణీకి గడువు పొడిగించి వాలంటీర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందన్నారు. అందులో భాగంగా ఆలస్యంగా వాలంటీర్లకు బ్యాంకు నుండి డబ్బు అందడంతో తన పెన్షన్ వివరాలు తెలుసుకునేందుకు సచివాలయానికి వెళ్ళిన సర్దార్ బాషా కు సచివాలయ సిబ్బంది నచ్చ చెప్పడం జరిగిందన్నారు. అదే సమయంలో దురదృష్టవశాత్తు ఆయన కు గుండె పోటు రావడం హుటా హుటిన ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించే సమయంలో మధ్య మార్గంలో ఆయన మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా వారు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. చెంగుబళ్ళ సర్పంచ్ పి భార్గవి భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెన్షన్ పొందుతున్న సర్దార్ భాషా పై తమకు ఎటువంటి కక్ష సాధింపులు లేవని తమ ప్రభుత్వం మతం, ప్రాంతం, కులం, పార్టీలు చూడకుండా పెన్షన్ అందిస్తున్న విషయాన్ని ముందు తెలుగుదేశం పార్టీ నేతలు గ్రహించాలన్నారు. సర్దార్ భాష కుటుంబ సభ్యులు గతంలో కూడా ఆయనకు రెండుసార్లు గుండెపోటు వచ్చినట్టు తమకు తెలిపారని అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ నాగమ్మ చంగప్ప మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి దుర్గా భరత్ కు సోగ్గాడి పెళ్ళాం ప్రజలు సాధనంగా ఆహ్వానించారని టిడిపి సానుభూతిపరులు కూడా ఆమెను చిరునవ్వుతో పలకరించారని అలాంటిది టిడిపి పై అభిమానం ఉన్నవాళ్లు చీరలను తిరస్కరించడంతో శ్రీమతి దుర్గా భరత్ తనను ఆశీర్వదించాలంటూ వారి ఆశీర్వాదం తీసుకుని వెనక్కి తిరిగి వచ్చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం. సుబ్రహ్మణ్యం, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్ ఎన్ రామచంద్ర, కుప్పం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మురుగేష్, మాజీ ఏఎంసి సభ్యుడు శ్రీరాములు, శివరాం పురం సర్పంచ్ పద్మావతి భాస్కర్, ఎంపీటీసీ ఆర్ ఈశ్వరమ్మ రమేష్, నేతలు హేమంత్ రెడ్డి, రమణప్ప, శివమణి, తోపుచేనుమణి, గోవిందప్ప, భాస్కర్, శంకర్ రెడ్డి, కన్నన్, తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పించను అందించిన ఎమ్మెల్యే ఆదిమూలం



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** సత్యవేడు నియోజకవర్గము, వరదయ్యపాలెం మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణము నందు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. పెంచిన ఇస్తున్న వైయస్సార్ పింఛను కానుకను సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అవ్వ,తాతల,వికలాంగుల, వితంతువుల,సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా,వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను నాడు ఇచ్చిన మాట ప్రకారం,నేడు 3000 రూపాయల పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గుర్తు పెట్టుకుని,సందర్భం వచ్చినపుడు ఆయన తరపున ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దయాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ పద్మావతి,జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,మండల వైసీపీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామి వారి 38వ జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి 38వ జన్మదిన సందర్భంగా శనివారం శ్రీ శక్తి పీఠంలో కోసం 2000 మంది మహిళలతో ద్విసహస్ర సువాసనీ పూజ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్టపై ఉన్న శ్రీ శక్తి పీఠం లో శనివారం మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి 38వ జన్మదిన సందర్భంగా 2000 మంది మహిళలతో శక్తిపీఠంలో ద్విసహస్ర సువాసనీ పూజ కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేసరంద భారతి మహాస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. మీడియాతో వారు మాట్లాడుతూ గత సంవత్సరం 37వ జన్మదిన సందర్భంగా వెయ్యి మంది మహిళలతో ఈ పూజ చేశామని, ఈ సంవత్సరం రెండువేల మంది మహిళలతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పూజ నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఈ పూజ కోసం వచ్చే మహిళలకు అని ఏర్పాటు చేశామన్ని పూజలో పాల్గొన్న భక్తులకు చీర పసుపు కుంకుమ గాజులు అందిస్తున్నామన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో వచ్చే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.



## నేడు బీజేపీ నియోజకవర్గ సమావేశం

**కుప్పం, మేజర్‌న్యూస్:**



2024 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కు ఏ విధంగా సన్నద్ధం అవ్వాల ని దానిపై శనివారం కుప్పంలో బిజెపి నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి కుప్పం నియోజకవర్గ కన్వీనర్ శివకు మార్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కుప్పంలోని బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి నాలుగు మండలాలకు చెందిన నేతలు హాజరు కావాలన్నారు.

### వన్నెకుల క్షత్రియ సమావేశాన్ని విజయవంతం చేయండి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**



శాంతిపురం మండల పరిధిలోని కడపల్లి వద్ద వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన సమావేశాన్ని ఈ ఆదివారం 7 తేదీన ఏర్పాటు చేయడం జరిగింది అని కనుక వన్నియకుల సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు.

## దళిత సభ ను జయప్రదం చేయండి

**జిల్లా దళిత సేవ సంఘం వ్యవస్థపకులు చంద్రశేఖర్**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా దళిత సేవ సంఘం వ్యవస్థపకులు చంద్రశేఖర్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల పై చూపుతున్న నిరంకుశ వైఖరికి నిరసనగా ఈనెల 7న తిరుపతి నగరంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించే దళిత కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా దళిత సేవ సంఘం వ్యవస్థపకులు చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రంలో జి డి డి పెరిగిందని ప్రధాని మోడీ చెప్పడం హర్షనీయమన్నారు. అయినా దేశవ్యాప్తంగా పేద ప్రజలకు లబ్ది చేకూరడం లేదన్నారు. రాష్ట్రంలో సైతం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు లబ్ధి చేకూరడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తుందన్నారు. వారి నిరంకుశ వైఖరిని ఎండగట్టడానికి ఈనెల 7న జరిగే దళితుల పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### వైభవంగా పరమహంస యోగానంద జయంతి వేడుకలు

**శాంతిపురం మేజర్ న్యూస్**



స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమ హంస యోగానంద విద్యాలయంలో వ రవం హ ం ంన యోగా నంద 130వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉదయం నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం విద్యాల య జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణన్ , విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ పరమహంస యోగానంద జీవిత విశేషాలను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో గురూజీ భక్తుల బృందంలోని సభ్యులైన చక్రపాణి రెడ్డి ,నారాయణ శెట్టి, గణపతి శాస్త్రి, మణి, వెంకట్ కుమార్ మరియు విద్యాలయ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కర్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం శెట్టిపల్లి ఆదర్శ పాఠశాల( విక్టరీ బోర్డింగ్ స్కూల్)లో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## జనసేనపార్టీ లోకి కాణిపాకం రాజకుమార్

**ఐరాల,(మేజర్ న్యూస్)**




పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాలు ద్వారా ప్రజలకు తన వంతు సేవలు అందించాలని ఉద్దేశంతో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ చేతులు మీదగా జనసేనపార్టీ కండువ కప్పుకొని పార్టీ తీర్థం తీసుకున్నట్లు రాజకుమా ర్ తెలిపారు. ఈసందర్భంగా రాజకుమా ర్ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు తనకు నచ్చినందున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి జన సేనపార్టీ లో చేసినట్లు వారు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి జనసేనపార్టీ లోకి ఆహ్వానించి న ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు తెలుపారు. జనసేనపార్టీ అధ్యక్షులు సలహాలు సూచనలు మేరకు పార్టీ సేవా కార్యక్రమంలో పాల్గొని తన వంతు సేవలు అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా కార్యదర్శి భానుప్రసాద్ పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి పట్టణం 12 వ వార్డులో

## పండుగల ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి పట్టణం 12వ వార్డు గాంధీ వీధిలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి, తిరుపతి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష,యూనిట్ ఇంచార్జి షఫీ, ఈహ,జయశ్రీ, కేశవ, సంధ్య, చక్రాల మహేష్, మహేష్, లోకేష్, వివేక్ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 12వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జోరుగా ఆప్ ప్రజా చైతన్య ప్రచారం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర నగరంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని 9వ వార్డులోని తిరుమల బైపాస్ రోడ్, మున్సిపల్ పార్క్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చిరు వ్యాపారులను కలిసి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టి ఆమ్ ఆద్మీ పార్టీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్, అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ చేపడుతున్న అవినీతి రహిత పాలనను ప్రజలకు వివరించారు. విద్యావంతులు, సమాజ మార్పు కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ పార్టీలో సభ్యులుగా చేరాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్, నరసింహా రెడ్డి, అంజి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు ప్రజలు సహకరించాలి

### కమీషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**



పారిశుద్ధ్య పనులకు ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ డా. జె అరుణ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నగర కమిషనర్ చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, కార్పొరేటర్ శశి కుమార్, స్థానిక యువతతో కలిసి శుక్రవారం ఉదయం నగరపాలక పరిధిలోని వన్నియర్ బ్లాక్ వీధులను శుభ్రం చేశారు. మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మిక సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును కమిషనర్ పర్యవేక్షించారు. సందర్భంగా బజారు వీధి, డీఐ రోడ్డు, వన్నియర్ బ్లాక్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో అందుబాటులో ఉన్న వారికి అదనంగా ప్రత్యామ్నాయ విధానాల ద్వారా దినసరి కార్మికులను ఉపయోగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో డ్వాక్రా సంఘాల నుండి మహిళలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటామన్నారు. నగరంలో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా నగర ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. కమిషనర్ పిలుపుతో స్పందించిన స్థానిక కార్పొరేటర్ శశి కుమార్.. తమ వార్డులో స్థానిక యువత ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. వార్డు శుభ్రత కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## టి ఎన్ టి యు సి
## చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న టి ఎన్ టి యు సి కార్మిక చైతన్య బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ బస్సు యాత్ర టెక్కలి నుంచి కుప్పం వరకు కొనసాగుతోందని, ఈ బస్సు యాత్రలో రాష్ట్రంలోని ప్రజలందరూ కార్మిక సంఘాలు పాల్గొని సంఘీభావం తెలపాలని సుగుణమ్మ కోరారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలక త్తా వచ్చే ఎన్నికలలో అధికారం లోకి రావడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సుగుణమ్మ పిలుపునిచ్చా రు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, టిడిపి నగర్ అధ్యక్ష కార్యదర్శులు ఒట్టికుంట చినబాబు, నైనార్ మహేష్ యాదవ్, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, ఆముదాల తులసీరామ్, కాంగ్ర లక్ష్మీపతి నాయుడు లు పాల్గొన్నారు.

## ఎస్వీయూ విసికి అభినందనలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డికి ఎమరాల్డ్ విద్యాసంస్థల డైరెక్టర్స్ గిరిధర్, విశ్వనాధ్‌లు అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విసి ఛాంబ ర్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవారి ఆశీస్సులతో యూనివ ర్సిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పేరు ప్రఖ్యాతలతో నిలవాలని ఆకాంక్షించారు. ఇందులో ఎమరాల్డ్స్ విద్యాసం స్థల ఉపసంచాలకులు మునిరత్నం ఉన్నారు.

## గంజాయి విక్రేతలు అరెస్ట్

**5కేజీల గంజాయి స్వాధీనం: ఈస్ట్ సీఐ**




**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

ఇతర ప్రాంతాల నుంచి తిరుపతికి అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఇద్దరు గంజాయి విక్రేతలును అరెస్టు చేసి ఎన్ డి పి ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మహేశ్వర్ రెడ్డి గంజాయి కేసు వివరాలను మీడియాకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి మూలాలను సమూలంగా రూపుమాపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. రేణిగుంట మార్గంలో ఫ్లైఓవర్ సమీపన పోస్టల్ కాలనీ మలుపు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా సూళ్లూరుపేట మండలం తానేలి గ్రామంకు చెందిన సాయికృష్ణ, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం రాగిమాను పెంట గ్రామానికి చెందిన మునిచర్ల సాయిలను గంజాయి విక్రేతలుగా గుర్తించి అదుపులోకి తీసుకొని వారి నుంచి లక్ష విలువ చేసే ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పాడేరు నుంచి ఈ గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి నగరం చుట్టు పక్కల ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. వీరిపై ఎన్.డి.పి.ఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### వైయస్సార్ పెన్షన్ కానుక

# పంపిణీ కార్యక్రమం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో రాజా వీధిలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా, మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుమార్ రాజా మాట్లాడుతూ, 3648 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం 2000 రూపాయల పెన్షన్ నుండి నాలుగు సంవత్సరాలకు గాను పెంచుతూ ఈరోజు 3000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద ఈరోజు 3000 రూపాయల పెన్షన్ పెంచడంతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని కుమార్ రాజా తెలియజేశారు. అవ్వ తాతలను చాలామంది వారి కొడుకులు పెద్దరికాన్ని వదిలేస్తున్నారని, పెద్దలు ఎటువంటి పరిస్థితుల్లో అనాధలు కాకూడదని ఈరోజు అవ్వ తాతలకు అండగా నిలవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకొచ్చారని కుమార్ రాజా తెలియజేశారు. బంగారుపాలెం మండలంలో ప్రస్తుతం నాలుగున్నర సంవత్సరంలో 600 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి జరిగిందని పాలేరు రామచంద్ర రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచి ఉమాదేవి కృష్ణమూర్తి, మండల జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నారే సోమశేఖర్, వైస్ చైర్మన్ సర్దార్, స్థానిక పంచాయతీ వైస్ సర్పంచ్ కామరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర,స్థానిక ఎంపిటిసి ఉషా వరదయ్య, మండల ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, ఈవోపీఆర్డి దుర్గాప్రసాద్ రెడ్డి,పంచాయితీ సెక్రటరీ శంకరయ్య,మండల పరిధిలోని సెక్రటరీలు చంగల్ రాయులు,కుమార్,మధు,జ్యోష్ణ, అనిత, శ్రీ వాణి, అవంతిక, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైయస్సార్సీపి మండలనాయకులు, కార్యకర్తలు, పెన్షన్ తీసుకునే అవ్వ తాతలు చాలామంది పాల్గొన్నారు.

### తెలుగు దేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి

# జి జే యం ట్రస్ట్ ఆర్థిక సాయం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

నగరం లోని స్థానిక 11వ డివిజన్ లక్ష్మాంబపురం లోని హరిజనవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సురేష్ వయస్సు.48 సం, ఆకస్మిక మృతి చెందాడు. ఇందులో భాగంగా సురేష్ మృత దేహానికి జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ చెన్నకేశవ నాయుడు నివాళర్పించి, వారి ఆకుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

# వేడుకగా ఓం శక్తి అమ్మవారి సుమంగళి పూజ

### - అమ్మవారిని దర్శించుకున్న డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి





**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలోని శ్రీనగర్లోని ఓం శక్తి, సిద్దేశ్వర స్వామి ఆలయంలో వెలసిన శ్రీఓం శక్తి అమ్మవారి సుమంగళి పూజ భక్తులు శుక్రవారం అత్యంత వేడుకగా చేశారు. స్థానిక మహిళలు సుమారు 500 మంది అత్యంత భక్తి శ్రద్ధలతో ఓం శక్తి మాలధారణ చేశారు. ఓం శక్తి మాల ధారణ దీక్ష చేపట్టారు. ఈ మేరకు ఆలయ కే హేమలత ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ భక్తులు సమూహంగా అమ్మవారికి సుమంగళి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాలర్స్ గ్రూప్ చైర్మన్ సి దివాకర్ రెడ్డి హాజరై అమ్మవారి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆకాంక్షించారు. అమ్మవారి సుమంగళి పూజలో తాను పాల్గొనడం మ భాగ్యమన్నారు. కాలనీవాసులు సాంప్రదాయ సంస్కృతిని ఆచరిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో మాల ధారణ దీక్ష చేపట్టి అమ్మవారిని కలవడం అభినందనీయమన్నారు. భక్తులందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. అనంతరం అమ్మవారి భక్తులు 700 మందికి అన్నదానం చేశారు. కాగా సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేక రథంపై కొలువు తీర్చి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఊరేగింపు అనంతరం ఆలయ ఆవరణలో ఓం శక్తి అమ్మవారి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి. రూపేష్, నవీన్, అకి, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం - రూ 5లక్షలు నష్టం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమై సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిన సంఘటన రొంపిచెర్ల గ్రామపంచాయతీలో శుక్రవారం జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన కరీముల్లా తాపీ మేస్త్రీగా పని చేసుకుని జీవిస్తున్నారు. శుక్రవారం అతను పనికి వెళ్లారు. ఇంట్లో పిల్లలు మాత్రమే ఉన్నారు. అదే సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి పిల్లలను రక్షించారు. అనంతరం పీలేరులోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు.అయితే ఈ ప్రమాదంలో 50 గ్రాముల బంగారు నగలు, రూ 1 లక్ష రూపాయల నగదు, బట్టలు, సోపాలు, మంచాలు, కాలి బూడిదయ్యాయి. ఇంట్లో వ్యాపించిన మంటలకు ఇంటి పైకప్పు పెచ్చులు ఊడి కింద పడ్డాయి. అగ్ని ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## జీడీ నెల్లూరు మండల టీడీపీ కో-ఆర్డినేటర్‌గా శివప్రసాద్ నియామకం

**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:**



గంగాధరనెల్లూరు మండల తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్‌గా జే.వి శివప్రసాద్‌ను నియమిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ డా.థామస్ శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. టీడీపీకి జడ్పీటీసీ నుండి జిల్లా ఉపాధ్యక్షులు వరకు మా నాన్న వెంకటేష్ అందించిన సేవలకు దీటుగా, రానున్న ఎన్నికలలో టీడీపీ గెలుపుకు విశేష కృషి చేస్తానని అన్నారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి నా సేవలను పార్టీలో గుర్తించి నన్ను మండలం కోఆర్డినేటర్‌గా నియమించిన నియోజకవర్గ ఇంచార్జ్ థామస్‌కు, పార్టీ మండల అధ్యక్షులకు, పార్టీలోని ప్రతి కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ టెన్నిస్ పోటీలు నిర్వహణకు ఎస్ఎస్ఆర్ విరాళం,

**శ్రీకాళహస్తి మేనేజర్ న్యూస్:**




శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహణ కోసం ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి శుక్రవారం .1.50లక్షలు విరాళం అందజేశారు. విక్రమ్ టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ ఈ విరాళం స్వీకరించారు. దాత సామాను శ్రీధర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. క్రీడలు ప్రోత్సహించడానికి సామాను శ్రీధర్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి రామకృష్ణ, డీఎస్ఎన్ రాజు, దశరథ, దామోదరం, మన్మథరావు, రవి, దనంజయులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ టెన్నిస్ పోటీలకు విరాళం అందిస్తున్న దాత

# బీస్ డైరీ ఆవిష్కరణ



**తిరుపతి, జనవరి 5:**

ఉమ్మడి చిత్తూరు జిల్లా బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి (%దీజూూూ%) డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీస్ కార్యవర్గ అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, కార్యదర్శి తోకల అశోక్ కుమార్, నెల్లూరు బీచ్ ఫౌండర్ పి. అనిల్ కుమార్ తదితరులు మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పరస్పర సహకారమే బీస్ ధ్యేయమని తెలిపారు. బీస్ అభ్యున్నతికి బలిజ ఉద్యోగులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీస్ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రవి కుమార్, అమర్ బాబు, లక్ష్మీ ప్రసాద్, ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, ముని శంకరయ్య, బాలాజీ, మధుసూధన్, జయ ప్రకాష్, మురళి, శివ కుమార్, వర ప్రసాద్, మోహన్, సురేష్, నర్సింహులు, శ్రీనివాసులు, భాస్కర్, ప్రకాష్, కిషోర్, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బలిజ ఉద్యోగులు పాల్గొన్నారు.

### పులిచెర్ల మండలంలో

## ఓటర్ల జాబితా వివరాలను అందించాలి



**కల్లూరుమేజర్ న్యూస్.**

పులిచెర్ల మండలంలోని బూతులు వారిగా ఓటర్ల జాబితా వివరాలను అందించాలని టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్ రెవిన్యూ అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత పది రోజుల నుండి ఓటర్ల జాబితాలో ఫామ్ 7,6,8 వివరాలను పోలింగ్ స్టేషన్ వారిగా అందించాలని రెవిన్యూ అధికారులు కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని శుక్రవారం సాయంకాలం పులిచెర్ల మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. పులిచెర్ల మండలంలో ఓటర్ల జాబితాలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపించారు. పులిచర్ల తాసిల్దార్ శేషగిరిరావును వివరణ కోరగా మండలంలోని ఓటర్ల జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం ద్వారా టిడిపి నాయకులు వివరాలు కోర దం జరిగిందని, ఓటర్ల జాబితాను పరిశీలించి నిబంధనల మేరకు నిర్ణయిత గడువు లోపల కోరిన వివరాలను అందించడం జరుగుతుందని తాసిల్దార్ శేషగిరిరావు పేర్కొన్నారు.

## మంజు వాణికు డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని వి.మంజు వాణికు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె న్యాయ శాస్త్ర విభాగపు ఆచార్యులు ప్రొఫెసర్ డా టి. సీతా కుమారి పర్యవేక్షణలో " ఇంపాక్ట్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ ఆన్ పబ్లిక్ హెల్త్ ఇన్ ఇండియా -ఏ సోషియో లీగల్ స్టడీ" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అందుకు మంజు వాణికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

# శ్రీవారి సేవలో బాలీవుడ్ నటి అందాల తారా జాహ్నవీ కపూర్

**తిరుమల, మేజర్‌న్యూస్:**



తిరుమల శ్రీవారిని బాలీవుడ్ నటి జాహ్నవి కపూర్ దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ బాలీవుడ్ నటి జాహ్నవి కపూర్, సినీ నటి మహేశ్వరీలు కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపలకు వచ్చినా జాహ్నవీ కపూర్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు.

# పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరిన యువత

**- దేశానికి వెన్నెముక యువతే - నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ, సిద్ధాంతాలు నచ్చి స్థానిక ఎంఆర్ పల్లి, రాయల్ నగర్, సప్తగిరి నగర్ల నుంచి సుమారు ముప్పై మందికి పైగా యువత.. సుధాకర్, హరి, సురేశ్ రాయల్, ముని, మోహన్, చంద్ర, క్రాంతి, దీపక్, శంకర్, కిషోర్, కుమార్, లక్కీ, ప్రసాద్, నవీన్, రాజేష్, సోమేష్, ప్రదీప్, రాము, దిలీప్, ప్రశాంత్, నరేష్, వెంకీ, బాలాజీ, ఉదయ్, చంద్ర, ముభారక్, అరుణ్, హేమంత్, మధుకర్, రామకృష్ణ , చంద్ర, వెంకటేష్, రామ్ తదితరులు తిరుపతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బైరాగి పట్టేడ పార్టీ ఆఫీసు నందు వారు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి లు మాట్లాడుతూ తిరుపతి తో సహా రాష్ట్రంలో యువతీ, యువకులు మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ, సిద్ధాంతాల నచ్చి ప్రతినిత్యం ఏదో ఒక నియోజకవర్గంలో జనసేనలో యువత చేరికలు కొనసాగుతున్నాయని, ఈ దేశానికి వెన్నెముక అయిన యువత రాజకీయాల్లోకి రావాలని, అవినీతిని ప్రశ్నించాలని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన నగర ఉపాధ్యక్షు డు బాబ్జీ, ప్రధాన కార్యదర్శి కొండా రాజా మోహన్, కిషోర్, హిమవంత్, సాయి దేవ్, మనోజ్, షరీఫ్, వంశీ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రదాత సీఎం జగన్

**- ఎస్వీయూ వైఎస్సార్ విద్యార్థి విభాగం క్యాలెండర్ ఆవిష్కరణలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందించి సీఎం జగన్ విద్యా ప్రదాతగా నిలుస్తున్నారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొనియాడారు. ఎస్వీయూ వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మన్యం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ను శుక్రవారం తుమ్మలగుంట చెవిరెడ్డి నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం జగనన్న విద్యా దీవెన, వసతిదీవెన. అమ్మ ఒడి, ఫీజు రీయంబర్స్ మెంట్, విదేశీ విద్యా దీవెన, పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా సివిల్ సర్వీస్ ప్రోత్సాహక పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయు వైయస్సార్ విద్యార్థి విభాగం ముని, నాగేంద్ర, మనోజ్, బోస్, ప్రణదీప్, శివ, పవన్ ,హరి, సాయి, గౌతమ్, చందు, లిఖిత్ పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫర్ బుల్ స్కిల్స్ శిక్షణ ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజులు పాటు చేపట్టిన ట్రాన్స్ఫర్ బుల్ స్కిల్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆ విభాగాధిపతి ఎం.ఉషారాణి పరిరక్షణలో డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్, పి. సుజాతమ్మ అధ్యక్షతన డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి నిర్వహించారు. ఇందులో భాగంగా మహేంద్ర ప్రైడ్ క్లాసు రూమ్ ప్రాజెక్ట్ నాంది ఫౌండేషన్ గ్రూప్ శిక్షకులు వై.రజని కుమారి, ఆయేషా షేక్ పాల్గొని ఎంసీఏ విద్యార్థులకు 18 అంశాలపైన శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్లో తిరుపతికి నేషనల్ అవార్డ్

**: కమిషనర్ హరిత వెల్లడి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా జాతీయస్థాయిలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కి అవార్డ్ లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో జరిగిన పోటీలలో తిరుపతి జాతీయస్థాయిలో అవార్డు పొందిందని, ఈ నెల 11వ తేది డిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డ్ అందుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవార్డ్ రావడానికి సహకారం అందించిన నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. దీనికోసం నగర ప్రజల సహకారం ఎంతో ఉపయోగపడిందన్నారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది, కౌన్సిల్ సహకారంతో ముందుకెళ్ళామని తెలిపారు. అలాగే కార్పొరేషన్ అధికారులు సహకారం అభినందనీయమన్నారు. వీరందరికీ ప్రత్యేకంగా కమిషనర్ అభినందనలు తెలిపారు.

# టీటీడీ ట్రస్టులకు రూ. 40 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాదుకు చెందిన కె.వి రాజశేఖర్ కు చెందిన జెకెసి ప్రాజెక్ట్సు లిమిటెడ్ సంస్థ ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ కొల్లి గోపాలకృష్ణ అన్నదానం ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ కొల్లి మాధవ అన్నదానం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఢిల్లీకి చెందిన శివంగ్ కౌర్ బర్ద్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల ప్రతినిధులు వి.మణిరెడ్డి, తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర కలిసి విరాళం డిడిలను తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

# ఈవీఎం ఓటింగ్ పై అవగాహన



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్, ఓటింగ్ అధికారి సూచనలతో కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఈవీఎంలో ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఓటు నమోదు అధికారి కమిషనర్ హరిత ఆధ్వర్యంలో డిసెంబర్ 18న ప్రారంభమైన ఓటింగ్ అవగాహన కార్యక్రమం ఈనెల 31వ తేదీ వరకు కొనసాగు నుండి. ఇందులో భాగంగా మున్సిపల్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈవీఎం ఓటింగ్ పద్ధతిలో ఓటు ఎలా వేయాలో అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల చేత ఈవీఎం ద్వారా ఓటు వేయడాన్ని ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అవగాహన ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ హరిత కోరారు.

# శ్రీవారి సేవలో ఏపి మంత్రి మెరుగు నాగార్జున

**తిరుమల, మేజర్‌న్యూస్:** టికెట్ల కేటాయింపులో అధిష్టానం నిర్ణయం మేరకూ అందరూ కలిసి పని చేస్తామని, ఎవరికి అసంతృప్తి లేదని ఏపి మంత్రి మెరుగు నాగార్జున స్పష్టం చేశారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి మెరుగు నాగార్జున స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపలకు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల దృష్ట్యా టికెట్ల కేటాయింపులో పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, అయితే అధిష్టానం నిర్ణయం మేరకూ అందరు కలిసి పని చేస్తామని, రాబోయే ఎన్నికల్లో తానూ పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చంద్రబాబు, అతని టీం ఎందుకు భయపడుతుందో అర్థం కావడం లేదని, మాతో చంద్రబాబుకు ఏం పనో అర్థం కావడం లేదని, చంద్రబాబు తన పార్టీ వ్యవహారాలు చూసుకుంటే మంచిదన్నారు.

చంద్రబాబు సొంత నియోజకవర్గంలో కాకుండా కుప్పంలో ఎందుకు పోటీ చేస్తున్నావో, లోకేష్ ఎందుకు మంగళగిరిలో పోటీ చేస్తున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో సామాజిక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, చంద్రబాబు హామీ ఇచ్చిన నెరవేర్చక పోవడం వల్లే ప్రజల్లోకి వెళ్ళలేక పోతున్నారని, పవన్ ను మళ్ళీ కలిసి చంద్రబాబు ఎన్నికల్లోకి వెళ్తున్నారే గానీ మాకు ఏ పార్టీతో పని లేదని, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వేరే చోట పని చేయబోతున్నారే గానీ, మా పార్టీలో అమర్‌నాథ్ చాలా స్ట్రాంగ్ పర్సన్ అని ఏపి మంత్రి మెరుగు నాగార్జున తెలియజేశారు.



## డిప్యూటీ సీఎంను సన్మానించిన రోసి రెడ్డి



డిప్యూటీ సీఎంను సన్మానిస్తున్న రోషి రెడ్డి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామిని మాంబేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి రోసిరెడ్డి శుక్రవారం సన్మానించి సత్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాంబేడు పంచాయతీకి ఎనలేని అభివృద్ధిని చేపట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నారై కోఆర్డినేటర్ కిషన్ చందుకు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చందు ను శుక్రవారం వెదురుకుప్పం టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ ను ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్‌గా నియమించడం శుభ పరిణామమని వారు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అతని సేవలు ఎంతో అవసరమని వారన్నారు. కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



**పుంగనూరు, మేజర్ న్యూస్:**
చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పుంగనూరు నియోజకవర్గ టిటిడి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా పుంగనూరు మండలం మేలుందొడ్డి పంచాయతీలో శుక్రవారం 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పగడాల రమణ, టిడిపి జనసేన మండల అధ్యక్షులు మాధవ్ రెడ్డి, విరూపాక్షి జిల్లా ప్రోగ్రామ్స్ కార్యదర్శి చైతన్య రాయల్, టౌన్ ప్రసిడెంట్ నరేష్ రాయల్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, బాలాజీ నాయక్,నాయకులు మురళి రాయల్, సుబ్బు, గని, రమేశ్,వెంకీ లు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం-డిప్యూటీ సీఎం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేపించి వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే నారాయణస్వామి వెల్లడించారు. మండలంలోని మాంబేడు సచివాలయంలో శుక్రవారం వెల్నెస్ కేంద్రాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పల్లెల్లో పేదవాడు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయం పరిధిలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేపించడం జరిగిందన్నారు. కేంద్రాల ద్వారా ఆరోగ్య పరీక్షలు జరిపించి వారికి ఉచితంగా వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల పెంచడం శుభ పరిణామం అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందుతున్నట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, తహసిల్దారు లక్ష్మీనారాయణ, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, మాంబేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి రోసి రెడ్డి,, ఎంపీటీసీ సభ్యుడు గుణశేఖర్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## నరేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చౌడేపల్లి (మేజర్ న్యూస్)**
మండలంలోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ బాలసముద్రం నందు ఆదివారం 7 జనవరి న జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు గుండ్లూరు తులసి రామ్ తెలియజేశారు. ఈ శిబిరం నందు చిన్న పిల్లలకు పెద్దలకు గ్యాస్ట్రిక్ కి సమస్యలు తలనొప్పి నీరసం మొదటి ఆరోగ్య సమస్యలకు మందులు ఇచ్చి వీటితోపాటుగా మహిళలకు ప్రత్యేకంగా స్త్రీల వైద్యనిపుణులచే వైద్య చికిత్స అందించబడును అని ఆ సంస్థ అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా సహదేవయ్య సుబ్రమణ్యం, నరేష్ , రంజిత్ మనీ పాల్గొన్నారు. కావున చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుచున్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనారోగ్యంతో మృతి

### నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం పెద్ద దళితవాడకు చెందిన పార్టీ కార్యకర్త గంగాధరం అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహం నికి తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్, నాయకులు కార్యకర్తలు అభిమానులు, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ థామస్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆంధ్ర ఆడుదాం క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ లతా బాలాజీ నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకా కారులను వెలుగు తీయడం కోసమే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు స్థానిక సర్పంచి ధనంజయవర్మ, ఎంపీటీసీ సభ్యులు నందిని, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, ఈవో మణి సచివాలయ సిబ్బంది పీఈటీలు మాండయ్య తిరుమల రాజు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** మండలంలోని 29 ఏ చింతమాకులపల్లి నందు నేడు జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూరపర్తి అంజిబాబు వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, స్థానిక తహసీల్దార్ మాధవరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 29 ఏ చింతమాకులపల్లి సర్పంచ్ హైమావతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రెడ్డి రూపేష్, డాక్టర్ మహమ్మద్, 104 సిబ్బంది చౌడేపల్లి పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జబ్బులకు సంబంధించి చికిత్స అందించడం జరిగింది అలాగే రెఫరల్ హాస్పిటల్స్ పంపడం జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సజావుగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజాదరణ ఉంటుందని ఎవరు ఊహించడం లేదు. అయితే అనతి కాలంలోనే జగనన్న సురక్ష కార్యక్రమానికి ఇంత గొప్ప పేరు వస్తుందని అనుకోలేదు. గ్రామపంచాయతీ ప్రజలు ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల జబ్బులకు సంబంధించి ప్రత్యేక డాక్టర్లు ప్రత్యేక చికిత్స కొనియాడుతూ హర్షద్వనాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షుడు కులపతి అంజిబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్విరామంగా

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీపీ

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం లో కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు ఎంపీపీ లతా బాలాజీ పంపిణీ చేశారు. కార్వేటి నగరం మండలం ఎల్ ఆర్ పేట పంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక సర్పంచి చిన్న అధ్యక్షులు జరిగింది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య, నాయకుడు జేజేలు రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవో పి ఆర్ డి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రసజ్ఞ కు న్యాయం న్యాయం జరగాలి

### తెలుగునాడు విద్యార్థి సమాఖ్య నాయకులు డిమాండ్

**పలమనేరు మేజర్ న్యూస్**

పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 16 సంవత్సరాల వయసు గల రసజ్ఞ అనే ఒక విద్యార్థిని గురువారం హాస్టల్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది ఈ విషయం తెలుసుకున్న వెంటనే పలమనేరు టీఎన్ఎస్ఎఫ్ %ళి%తెలుగునాడు విద్యార్థి సమాఖ్య%రి% నాయకులు మురళి సురేష్ బాబు మోహన్ తదితరులు కళాశాల వద్దకు వెళ్లి ఆ అమ్మాయి ఆత్మహత్య గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు టిఎన్ఎస్ఎఫ్ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల నుండి హాస్టల్ కు వెళ్లి చూడగా రసజ్ఞ ఉరివేసుకోవడం చూసి హుటాహుటిన సిబ్బంది పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆ అమ్మాయి మరణించిందని వైద్యులు ధ్రువీకరించారు డి.ఎస్.పి గారు ఘటనా ప్రాంతానికి చేరుకొని సమీక్షించారు తదుపరి దర్యాప్తు పూర్తి వివరాలు తెలియజేస్తామని చెప్పారు అని తెలియజేశారు టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు త్యాగరాజు కూడా కాల్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు మేము టీఎన్ఎస్ఎఫ్ తరఫున ఈ ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాం వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసి రసజ్ఞ అనే అమ్మాయికి న్యాయం చేయాలి ఈ అమ్మాయి ఆత్మహత్యకు కారణమైన వాళ్ళు ఎవరైనా సరే వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి అదేవిధంగా దయచేసి విద్యార్థులు ఎవ్వరూ కూడా ఇలాంటి పనులకు పాల్పడం వంటివి చేయరాదని కోరారు.

# అంగన్వాడీల పోరాటం ఉధృతం చేస్తాం



**పలమనేరు మేజర్ న్యూస్**

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటం ఉధృతం చేస్తామని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, పార్థసారథి, రవికుమార్ పేర్కొన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారంతో 25 రోజు చేరుకున్న సందర్భంగా సీనియర్ అంగన్వాడి వర్కర్ ప్రభావతి , వెంకటరత్న, చిలకమ్మా సమ్మెకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 25 రోజుల నుండి అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదన్నారు. పక్క రాష్ట్రాలు అంగన్వాడీలకు న్యాయం చేస్తున్నప్పుడు ఆంధ్ర ప్రభుత్వ మాత్రం ఎందుకు న్యాయం చేయకుండా విధుల్లోకి హాజరు కాకపోతే ఉద్యోగం ఊడ కొడతామని బెదిరింపులకు గురి చేయడం వారి హక్కులను హరించడం అవుతుందని సూచించారు. ముఖ్యమంత్రి లో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను మాత్రమే అడుగుతున్నారు తప్ప వేరే గొంతెమ్మ కోరికలు కోరలేదని ఎవరు లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంగన్వాడీలు ఆకలి కేకలతో అలమటిస్తూ చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ, సమరశీల, ఐ ఎఫ్ టి యు నాలుగు యూనియన్ నాయకులు వర్కర్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# జగమర్ల లో శ్రీపురం సీతారామయ్య గారి దాతృత్వం

**పలమనేరు మేజర్ న్యూస్**

సేవారత్న శ్రీపురం సీతారామయ్య జగమర్ల , జగమర్ల ఎస్ టి 60 మంది విద్యార్థులకు పలక, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , అట్టలు ,తినుబండారాలు శుక్రవారం ఇవ్వడం జరిగింది. దానితోపాటుగా నిరుపేదలైన విద్యార్థుల తల్లదండ్రులకు 45 మందికి చాపలు, దుప్పట్లను మరియు గ్రామంలోని 15 మంది వృద్దులకు వూత కర్రలను వితరణ చేయడం జరిగింది. దాత యొక్క సహృదయాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుదర్శనాచారి , గురుమూర్తి మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సలీం భాష, సుబ్రమణ్యం, జిలానీ బాబు లతో పాటు పేరెంట్స్ కమిటి సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడ్డం వారిపల్లిలో వై.యస్.ఆర్ క్రాంతి పథకం కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

మండలం లోని గడ్డం వారి పల్లి గ్రామపంచాయతీ సచివాలయం నందు నేడు వైయస్సార్ క్రాంతి పథకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గత ఏడాది ఎన్నికలు ఏప్రిల్ 11, 2019 నాటికి వివిధ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాలకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'వైఎస్సార్ క్రాంతి పథకానికి శ్రీకారం చుట్టారు. డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను నేరుగా వారికే చెల్లిస్తూ వైఎస్సార్ క్రాంతి పథకం తీసుకొచ్చారు. అంతేకాదు త్వరలో వైఎస్సార్ క్రాంతి పథకం



వారోత్సవాలు నిర్వహించాలన ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,71,302 లక్షల డ్వాక్రా సంఘాలకు చెందిన 87,74,674 లక్షల మహిళలకు ఆసరా పథకంలో ఆర్థిక సహాయం అందనుంది. ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని హామీ ఇచ్చామని. ఇప్పుడు నిలబెట్టుకున్నారని, మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలకు పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా చేయూత అందిస్తామన్నారు. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం అమలు చేస్తుందని కూరపర్తి అంజిబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భాగ్యవతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి,వెలుగు ఏ.పి.యం.నర్వత్తమ రెడ్డి,,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య, వై.కా.పా నాయకులు హరినాథ్, రెడ్డెప్పరెడ్డి, వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి పై ఇంటింటా సర్వే

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:**



మండలం వైద్యాధికారి ఆదేశానుసారం కడపనతం గ్రామం నందు హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఇంటింటి సర్వే చేపట్టి కుష్టు వ్యాధి గురించి శుక్రవారం అవగాహన కల్పించడం జరిగినది శరీరంపై నొప్పి, నవ్వ,లేని దళసరి రాగి రంగు కలిగి న మచ్చలు ఉన్నచో వైద్యాధికారి దగ్గర చూపించుకోవాలని మరియు జ్వరములు నివారణ పరిసరముల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. స్కూల్ నందు వ్యక్తిగత శుభ్రత చేతుల శుభ్రత పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బైరెడ్డిపల్లి నందు వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం

**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**

శనివారం ఉదయం 10 గంటలకు అగస్తి పబ్లిక్ స్కూల్ నందు వైయస్సార్ పెన్షన్ జనవరి నెల నుండి మూడు వేల రూపాయలకు పెంచిన దరిమిలా మరియు నూతన పెన్షన్లు మంజూరైన వారికి పలమనేరు శాసనసభ్యులు డా .ఎన్.వెంకటేగౌడ మరియు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్, బైరెడ్డిపల్లె సచివాలయ పరిధిలో శనివారము కొత్తగా మంజూరు అయిన పంపిణీ కొరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్ర బాలాజీ తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని కోరారు. మీడియా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

### ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మునిసిపల్ పారిశుధ్యం కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే

# జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

### ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు

**పలమనేరు మేజర్ న్యూస్**

పలమనేరు మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ పాదయాత్రలో సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేస్తాను, వేతనాలు పెంచుతాను మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి పదవి కాలం పూర్తి కావస్తున్న ఈరోజు కూడా మున్సిపల్ పారిశుధ్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారాని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రబలుతున్న తరుణంలో ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ప్రభుత్వం జోక్యం చేసుకొని మున్సిపల్ రాష్ట్ర సంఘాలను చర్చలు ఆహ్వానించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం ఏ ఐ టి సి ఏఐటియుసి నాయకులు బుర్ర మంజునాథ్ బాబు, సాయి కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రామమూర్తి ఏ గుర్రప్ప పాల్గొని మద్దతు పలికారు
పలమనేర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి .శ్రీనివాసులు ,బి. వెంకటేష్ ,ఎం .రమేష్ బాబు, జాన్, ఆర్ వాసు ,వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, చిన్నారెడ్డి ,గోపి, సురేష్,అరుణమ్మ ,లక్ష్మమ్మ ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్లను హెల్పర్లను బెదిరించడం ప్రభుత్వానికి తగదు

### సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు ధ్వజం



**పలమనేరు మేజర్ న్యూస్**

పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద 25 వ రోజు చేస్తున్న అంగన్వాడి వర్కర్లు నిరవధిక సమ్మె కు మద్దతు తెలియజేయడానికి విచ్చేసిన సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం .సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు మినీ అంగన్వాడి వర్కర్ హెల్పర్ల సమస్యల పైన గత 25 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించకపోగా ప్రభుత్వం సంబంధించిన అధికారులు అంగన్వాడి కార్యకర్తలు ఉద్యోగం నుండి తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం బెదిరించడం ప్రభుత్వానికి తగదని ధ్వజం ఏతారు సమస్యలను పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెబుతారు హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు నాయకులు శాంతమ్మ ,జ్యోతి ,భారతి ,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓం శక్తి బృందంచే విధ్యా వస్తువులువితరణ , అన్నదాన కార్యక్రమం

**తిరుపతి,మేజర్ న్యూస్**



తిరుపతి జిల్లా,తిరుపతి అర్బన్ మండలం,16,17 వార్డు లో గల ఓం శక్తి బృందం శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,నోటు పుస్తకాలు(స్టేషనరీ)వితరణగా అందించారు. స్థానిక ఓంశక్తి బృందం చేపట్టిన ఈకార్యక్రమంలో కృష్ణ యాదవ్,మునిరెడ్డి,ఆనంద్ బాబు యాదవ్,రమేష్ యాదవ్,వి రాము,వి దేవి,కే హేమావతి,వి లోకేష్,కే దినేష్ కుమార్,దీపక్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మండల ఉపాధ్యక్షుడిగా నరసింహారెడ్డి

**పెనుమూరు మేజర్ న్యూస్**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెనుమూరు మండలం ఉపాధ్యక్షుడిగా మండలంలోని పెద్దరాశి పల్లి గ్రామానికి కామసాని నరసింహారెడ్డిని ఎంపిక పైనెట్లో పార్టీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి మండల ఉపాధ్యక్షుడిగా పదవి కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి విజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీ ప్రతిష్టకు సహకరిస్తానని ఆయన అన్నారు.

## శ్రీకాళహస్తిలో విక్రమ్ టెన్నిస్ పోటీలు ప్రారంభం




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ డాక్టర్ చంద్రశేఖర్ విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి టెన్నిస్ పోటీలు శ్రీకాళహస్తిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.70 సంవత్సరాలు పైబడిన ప్లేయర్స్ పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది, మీరందరూ ఎపుడు ఇలానే ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, రిటైర్డ్ జడ్జి రామకృష్ణ, డి.ఎస్.ఎన్ రాజు,దశరథ, దామోదరం, మనమధరావు, రవి, దనంజేయుల్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాద బీమా పంపిణీ



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఆరు నెలలు కిందట జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భవన నిర్మాణ రంగ కార్మికుడు గంగాధర్‌కు ఎమ్మెస్ లైఫ్ స్టీల్ సంస్థ శుక్రవారం ప్రమాద బీమా అందజేసింది. తొట్టంబేడు మండలం శేషమ నాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన గంగాధర్(55) గత 30 ఏళ్లుగా తాపీ మేస్త్రి గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల కిందట శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లి సమీపంలో రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగాధర్ కుడికాలుకు తీవ్రం గాయమవడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో ఎమ్మెస్ లైఫ్ సంస్థ ప్రతినిధులు స్థానిక హిందుస్థాన్ స్టీల్ అండ్ సిమెంట్ డీలర్ అండ్ ప్రొప్రైటర్ షేక్ ఇలియాస్ బాబు సమక్షంలో గంగాధర్ కు రూ.30 వేలు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్ లైఫ్ స్టీల్ ప్రతినిధులు శ్రీధర్, మణికుమార్, శశి భూషణ్, రామన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**పలమనేరు మేజర్ న్యూస్ :** శుక్రవారం మాజీ మంత్రి చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సాంబార్ పూర్ గ్రామానికి చెందిన మొగిలిశ్వర కుటుంబం, జరవారిపల్లి లో మాధవరెడ్డి, శివారెడ్డి,రోహిత్, గురునాథ్, గోవర్ధన్,, వంశీ, పురుషోత్తం, వెంకటేష్ తదితరులు పార్టీలో చేరగా వారికి కండువాలను వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు.



## తొట్టంబేడు మహిళ కాలేజీ స్థలం

# కబ్జా చేస్తే సహించేది లేదు

### తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రహరీ నిర్మిస్తాం - తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మిస్తామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్థలం ఆక్రమణలను వ్యతిరేకిస్తూ శుక్రవారం కళాశాల ప్రాంగణం సమీపంలో టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో రౌడీయిజానికి అరాచరకాలకు జరిగే కబ్జాలకు మరొక పరాకాష్ట బాలికల జూనియర్ కళాశాల స్థలం ఆక్రమించడం అన్నారు. ఈ బాలికల జూనియర్ కళాశాల 6.67ఎకరాలు విస్తీర్ణంలో ఉందన్నారు. ఇందులో చాలా భాగం ఆక్రమణకు గురైందన్నారు. 2018లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యులుగా ఉన్నపుడు కళాశాల స్థలం కాపాడుకోవాలనే ఆశయంతో ప్రహరీ నిర్మాణం కోసం 2 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఆ నిధులుతో ప్రహరీ నిర్మాణ పనులు కూడా అప్పట్లో ప్రారంభించారన్నారు. అయితే 2019లో జరిగిన ఎన్నికబల్లో తెలుగుదేశం పార్టీ ఓడి పోవడం వైసీపీ అధికారంలోకి రావడంతో అధికార పార్టీ నాయకులు కమీషను కోసం కాంట్రాక్టరును బెదిరించి ప్రహరీ నిర్మాణ పనులు ఆపేశారన్నారు. ప్రహరీ నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ప్రస్తుతం ఉండేది నమ్మకం లేదన్నారు. ఆ నిధులు కూడా అధికార పార్టీ నేతలు కాజేసి ఉండవచ్చని



బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. ఇపుడు ఈ కళాశాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించడానికి పథకం రచించి చదును చేశారన్నారు. కళాశాల స్థలంలో ఎకరా స్థలం కబ్జా చేయడానికి ముహూర్తం పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. ఇదెక్కడి అన్యాయమని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ఇది ఎవడబ్బ సొమ్మని ఇది ప్రభుత్వ సొమ్ము అని ఆయన అన్నారు. కబ్జాకు ప్రయత్నించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. కళాశాల పక్కనే ఉన్న కమ్మ సంఘం భవనం పక్కనే ఉన్న స్థలం కూడా తాజాగా ఆక్రమించి పూజలు చేశారన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కబ్జా చేసిన వారిని ఎవరనీ వదలి పెట్టమన్నారు. తాము న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. బాలికల కళాశాలలో సుమారు 250 మంది పేద పిల్లలు చదువుతున్నారని... ఈ స్థలం ఆక్రమిస్తే వారి భవిష్యత్తు ఏం కావాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాల స్థలం ఆక్రమించే వారిని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రోత్సహించడం బాధాకరమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల కళాశాల పరిసరాలు చాలా అధ్వానంగా మారాయని విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అయినా ఎమ్మెల్యే బియ్యపు మధు స్పందించక పోవడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాలికల కళాశాలలో కార్పోరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా కళాశాల స్థలం కబ్జా గురించి రాసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్ వి ఎస్ బాబు కార్మిక నాయకుడు చిరస్మరణీయుడు

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కడప జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్గీయ ఎన్ వి ఎస్ బాబు ప్రధమ వర్ధంతినీ ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్ని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్ వి ఎస్ బాబు చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్ వి ఎస్ బాబు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు అన్నదాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ యూనియన్ నాయకుడిగా ఎన్ వి ఎస్ బాబు కార్మికులు కోసం పని చేశారని ఆయన మరణం అందర్నీ తీవ్రంగా బాధకు గురిచేసిందని అన్నారు. బాబు ప్రథమ వర్ధంతి కి ఒక్క రోజు ముందు ఆయన కుమారుడికి కారుణ్య మరణం కింద ఉద్యోగం రావడం మనందరికీ సంతోష విషయం అన్నారు. నిరంతర కార్మికులకి సేవలు అందించే వారికి మరణం లేదని ఎల్లప్పుడూ మనతో ఉంటారని అలాంటి కోవకి చెందిన ఎన్వీఎస్ బాబు చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజు వర్ధన్ యూనియన్ నాయకులు,పసుపులేటి శ్రీనివాసకుమార్,అవుల ప్రభాకర్, ఆచారి, ఆచారి, రాజవర్ధన్ రెడ్డి, రెడ్డి,బీఎస్ఆర్ కుమార్,పి ఎస్ ప్రసాద్,టిఎల్ మూర్తి,కుప్పయ్య,ఔ కుమార్, కుమార్,రామకృష్ణ ప్రసాద్,శరవణ, కృష్ణ,శ్రీమతి మన్యం,ఏసీ రాయలు,జి ఆర్ రెడ్డి, గంగాధరం, సునీల్, రోశయ్య, ప్రకాష్, రమేష్ డిపో ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## క్రీడాకారులకు టీ షర్ట్ లు అందజేసిన ఎమ్మెల్యే



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో లో భాగంగా వైసీపీ మైనారిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, మరియు వరదయ్యపాలెం మండల వైయస్ఆర్సీపీ నాయకుల సమక్షంలో ఇందిరానగర్ సచివాలయ వాలీబాల్, క్రికెట్ టీం జెర్సీ(టీ షర్ట్)లను ఆవిష్కరించారు ఇందుకు సహకరించిన వరదయ్యపాలెం లాహిత్ చికెన్ సెంటర్ ఎం.మునిరాజాని శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా ఇందిరానగర్ క్రీడాకారుల అందరి తరపున అభినందనలు తెలియజేశారు.

## కాణిపాకం వినాయకునికి రూ: 1 లక్ష విరాళం



**ఐరాల, (మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి 1,00,116 రూపాయాలు ను తిరుపతి కి చెందిన జిల్లా సతీష్,కుటుంబ సమేతంగా కలిసి శు క్రవారం విరాళంగా ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులుమీదగా అందజేశారు. ఈ విరాళ దాతలకు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ కాన్ఫరెన్స్ కు మహిళా వర్సిటీ విసి కి ఆహ్వానం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏపీ స్టేట్ ట్రైబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ వైస్ చాన్సలర్ కి లీడ్ చైర్ పర్సన్ గా వ్యవహరించడానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య దేపురు భారతిని ఆహ్వానించారు. ఈ కాన్ఫరెన్స్ తమిళనాడు తంజావూర్ లోని శాస్త్ర యూనివర్సిటీ వేదికగా నిలిచింది. ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం నూతన ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు, పది విధానాలలో వివిధ అంశాలపైన అనుసరించాల్సిన వ్యూహాలు పైన చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.భారతి పాలనా స్వయంప్రతిపత్తి అనే అంశం పైన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూజీసి చైర్మన్ ఆచార్య ఎం.జగదీశ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కాల్సీ రిటైర్డ్ ఐఏఎస్ పాల్గొంటారు. అలాగే యూజీసీ చైర్మన్ జగదీష్ సదస్సులో పాల్గొని వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో నూతన ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు గురించి ముఖాముఖీ నిర్వహిస్తారు.

# శ్రీవారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు





**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గత ఏడాది డిసెంబర్ 12వ తేదీ నుండి 25 రోజుల పాటు జరిగిన అధ్యయనోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని వేంచేపు చేసి దివ్యప్రబంధ గోష్టి నిర్వహించారు. గత 25 రోజులుగా శ్రీవారి ఆలయంలో శ్రీవైష్ణవ జీయంగార్లు 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను ౧ ౦ ద్వారా ప్రతి రోజు స్వామివారికి నివేదించారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను పారాయణం చేశారు. శుక్రవారంనాడు అధ్యయనోత్సవాల్లో చివరిరోజు కావడంతో "తన్నీరముదు" ఉత్సవం నిర్వహించారు. అధ్యయనోత్సవాలు ముగిసిన అనంతరం మరుసటిరోజు అనగా జనవరి 6న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు దక్షిణ మాడ వీధిలోని తిరుమలనంబి ఆలయానికి వేంచేస్తారు.

**ఘనంగా "తిరుమలనంబి తన్నీరముదు" ఉత్సవం**

శ్రీ వైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీవేంకటేశ్వరుని సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడైన శ్రీ తిరుమలనంబి స్మృత్యర్థం ప్రతి ఏడాదీ నిర్వహించే "తన్నీరముదు" ఉత్సవం తిరుమలలో శుక్రవారం ఘనంగా జరిగింది. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ అనంతరం శ్రీ మలయప్పస్వామివారు తిరుమాడ వీధి ఆలయ ప్రదక్షిణముగా వాహన మండపానికి వేంచేపు చేస్తారు. తిరుమలనంబి ఆలయం నుండి ప్రదక్షిణగా తిరుమలనంబి వంశీకులు శిరస్సుపై బిందెలతో ఆకాశగంగ తీర్థాన్ని వాహన మండపానికి తీసుకొస్తారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణ నడుమ జీయర్ స్వాములు, ఆచార్య పురుషులు, ప్రబంధ పండితులు పవిత్ర తీర్థజలంతో ఆలయంలోకి వేంచేపు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్టు పాదాలపై అమరి ఉన్న బంగారు తొడుగునకు పవిత్ర ఆకాశగంగ జలంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తిరుమలనంబి రచించిన "తిరుమొళి పాశురాలను" పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# రైతులు సస్యరక్షణ చర్యల్లో అప్రమత్తంగా ఉండాలి

## స్పిక్ కంపెనీ రీజనల్ మేనేజర్ గంగాధరం

**పుత్తూరు, మేజర్ న్యూస్:**



రైతులు పండించే పంటల్లో అప్రమత్తంగా ఉంటూ సస్యరక్షణ చర్యలు చేయడంతో అధిక దిగుబడులను సాధించవచ్చు అని పిక్ కంపెనీ రీజనల్ మేనేజర్ సి గంగాధరం పిలుపునిచ్చారు శు క్రవారం నాగలాపురం మండలంలోని టీ ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా డీఈవో ప్రసాదరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం అవగాహన సదస్సు గురించి ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వరి, వేరు శెనగ, చెరుకు, మామిడి, పూలతోట పంటలపై ఎరువులు గురించి మందులు పిచికారి గురించి వివరిస్తూ యాజమాన్య పద్ధతులు మరియు పంటలకు సోకే చీడపీడలు, తెలుళ్ళు వంటి సస్యరక్షణ చర్యలపై దిగుబడిని ఎలా సాదించాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని దాదాపు 350 మందిపైగా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ రైతులు పండించే పంటల్లో మెలకువలు తెలుసుకొని పండిస్తే అధిక దిగుబడులను సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చుని పిలుపునిచ్చారు. ఇందుకు స్పిక్ కంపెనీ ద్వారా తమ సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని రైతులకు సూచించారు. అనంతరం సదస్సుకు విచ్చేసిన రైతులందరికి మధ్యాహ్నం భోజన కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు ధనుంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం, పిచ్చాటూరు ఏవో సుబ్బారావు, రాస్ కెవికె ప్రిన్సిపల్ శాస్త్రవేత్త శ్రీనివాసులు,స్పిక్ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్, కంపెనీ ప్రతినిధులు డెవలప్మెంట్ అధికారి శివకుమార్ ఉమామహేశ్వరరావు, తిరుమల రావు ముబారక్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీపీ లతా బాలాజీ

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**

కార్వేటినగరం మండలంలో కొత్తగా పింఛన్ మంజూరైన లబ్దిదారులకు ఎంపీపీ లతా బాలాజీ పంపిణీ చేశారు. కార్వేటి నగరం మండలం ఎల్ఆర్ పేట పంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక సర్పంచి చిన్న అధ్యక్షులు జరిగింది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య, నాయకుడు జేజేలు రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవో పి ఆర్ డి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 10 నుంచి శ్రీగోవిందరాజస్వామి అధ్యయనోత్సవాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:**

ఈనెల 10వ తేదీ నుంచి జనవరి 2 వరకు శ్రీ గోవిందరాజు స్వామి వారి అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ప్రతి ఏడాదీ ఆలయంలో అధ్యయనోత్సవాల సందర్భంగా దివ్యప్రబంధాన్ని పారాయణం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయంలోని కళ్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారిని, సేనాధిపతివారిని, ఆళ్వార్లను వేంచేపు చేస్తారు. వారి సమక్షంలో దివ్యప్రబంధాన్ని పారాయణం చేస్తారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా జనవరి 20న చిన్నశాత్తుమొర, జనవరి 26న ప్రణయ కలహోత్సవం, జనవరి 30న పెద్దశాత్తుమొర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలను ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## బోయకొండలో ఉచిత అన్నదాన కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్న్యూస్:**




మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శక్తి స్వరూపిణి, అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ వి నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వారము ఉచితముగా చిత్తూరు జిల్లా పలమనేరు చెందిన సిఎస్ నవీన్ కుమార్ అతని మిత్ర బృందం అన్నదానమునకు కూరగాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వాహణాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్ పార్టీ అధిష్టానం ఆదేస్తే

# ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

**- బిరాష్ట్ర వైసీపీ టీఎఫ్ నాయకులు పొన్నేరు దామోదరం**

**బంగారుపాలెం, మేనేజర్ న్యూస్:**



పూతలపట్టు నియోజకవర్గంలో వైసిపి అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం అని రాష్ట్ర వైయస్సార్ పార్టీ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి పొన్నెరి దామోదరం తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాను ఉపాధ్యాయులుగా పని చేసి విశ్రాంతి తీసుకున్నానని 2011 నుండి వైసీపీలో రాష్ట్ర టీఎఫ్ కార్యదర్శిగా పనిచేస్తున్నానని జిల్లాలో టీచర్స్ ఫెడరేషన్ పౌండర్ని అని వైఎస్సార్,జగన్మోహన్ రెడ్డికి విరాభిమానిని అని నియోజకవర్గం వర్గం మొత్తంలో బంధువర్గం,నా దగ్గర చదుకున్న విద్యార్థులు,నాతో పని చేసిన ఉపాధ్యాయులు, స్నేహితులు ఉన్నారని మండల నాయకుల మద్దతుతో పూతలపట్టు నియోజకవర్గ 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ వైయస్సార్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పెద్దాయన పుంగనూరు శాసనసభ్యులు మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశం ఇస్తే ఎంపీ మిధున రెడ్డి సలహాలు మేరకు పూతలపట్టు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ అధిష్టానం నాకు ఇస్తే అన్ని విధాలా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.త్వరలో నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా మంత్రిని కలుస్తానని ఆయన తెలిపారు.

## 7న వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



ఈ నెల 7న రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు ప్రధాన కార్య దర్శి ఆశ్వేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అండర్ 16, అండర్ 19, సీనియర్ విభాగంలో వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని క్రీడాకారులు వాలీబాల్ జిల్లా జట్టు ఎంపికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 9505154159 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

చేనేత రంగాన్ని సంరక్షించుకుందాం, చేనేత కార్మికులు

## సంక్షేమానికి పాటుపడదాం

**- చేనేత కార్మిక రాష్ట్ర నేత మిద్దెల హరి**

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**



చేనేత కార్మిక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ వారు ముద్రించిన 2024 సంవత్సరం క్యాలెండర్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్, శ్రీకాళ హస్తి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిద్దెల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిద్దెలు హరి మాట్లాడుతూ చేనేత కార్మికులు ఐక్యమత్యంతో చేనేత రంగ సంరక్షణకు, చేనేత కార్మికుని సంక్షేమాన్ని సాధించుకోవాలని, అందుకు చేనేతలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మిక యూనియన్ కు చేనేత కార్మికులందరూ మద్దతు తెలిపి, ఐక్యమత్యంతో తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. చేనేత కార్మిక యూనియన్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకటముని మాట్లాడుతూ 33 సంవత్సరములుగా చేనేత లు కోసం పనిచేస్తున్న సంఘం చేనేత కార్మిక యూనియన్ అని తెలిపారు.ఈ సందర్భంగా భాస్కరపేట, పద్మశాలి పేట, సింగమాలలో గల చేనేత సమస్యలపై చర్చ కార ్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో డైరెక్ట ర్ మిద్దెల హరితో పాటు, రాష్ట్ర చేనేత కార్మిక యూనియన్ అధ్యక్షులు ఆకుల వాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. షణ్ముగ వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు యం. వెంకటముని, గంజి మునెయ్య, బి. ప్రభాకర్ బి. వాసు, నెల్లూరు రాఘవులు, ఏ. వాసు యన్. రవి, కన్నా వెంకటేశ్వర్లు, సల్లా సుధాకర్, నున్నా సుధాకర్, చెన్నయ్య, గోపి, శ్రీకాళహస్తి పట్టణం పద్మశాలి పేట, భాస్కర పేట చేనేత కార్మికులు పాల్గొన్నారు.

### బొల్లినేని జగన్నాథం నాయుడు దంపతులు నిరంతర నిత్య అన్నదానం 500 వరోజు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి మండలం రాచగున్నెరి మాజీ సర్పంచ్ నిరంతర నిత్య అన్నదాత, సంఘ సేవకులు, జెకె స్టీల్ అధినేత టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు దంపతులు పేద ప్రజలు ఆకలి తీర్చి నిరంతర నిత్య అన్నదానం శుక్రవారం 500 రోజులు పూర్తి చేసుకుంది, ఈ సందర్భంగా అన్నదానానికి వచ్చిన పేద ప్రజలు మాట్లాడుతూ ప్రతిరోజు మా ఆకలి తీరుస్తున్న ఆ మహానుభావుడికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా అష్ట ఆయురోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు, ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ ఈరోజు 500 రోజులు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నానంటే, ఆ భగవంతుని ఆశీస్సులు, నియోజవర్గం పేద ప్రజలు సహకారంతో నిరంతర నిత్య అన్నదానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని అభిమానులు బొల్లినేని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతారాహిత్యం... అట్టడుగున రాయలపురం..

**- రోగాలతో అల్లాడుతున్న జనం... అయినా పట్టించుకోని పాలకులు..**

**- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్న్యూస్:**

పదవి బాధ్యతలు చేపట్టి నాలుగున్నర ఏళ్లు గడిచాయి. అయినా అభివృద్ధి పై మాత్రం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సీతకన్నేశారు. ఆయన బాధ్యతారాహిత్యం కారణంగా చంద్రగిరి మేజర్ పంచాయతీకి పక్కనే ఉన్న రాయలపురం పంచాయితీ అభివృద్ధిలో అట్టడుగున స్థాయికి చేరుకుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె చంద్రగిరి మండలం, రాయలపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాయలపురం పంచాయితీని ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్య వేధిస్తోందని గ్రామస్తులు పులివర్తి సుధారెడ్డికి చెప్పారు. దోమలు స్వైరవిహారం చేయడంతో తరచూ రోగాల బారిన పడుతున్నామని అన్నారు. గతంలో రెండు సార్లు పర్యటించి మురుగు కాలువ నీటి సమస్య పరిష్కారించాలని విజ్ఞప్తి చేశాం. అయినా అధికారులు స్పందించలేదు. రాబోయేది తెలుగుదేశం పార్టీనే అని ఖచ్చితంగా సమస్యకి పులివర్తి నాని పరిష్కారం చూపుతారని ఆమె అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా అభిమానం.. లబ్ధిదారుల్లో సంతోషం.

**-గడప గడపలో సంక్షేమ వెలుగులు**

**-చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం**

**చంద్రగిరి, మేజర్న్యూస్:**



ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం.. పల్లెల ప్రగతిపథంతో పెరుగుతున్న ఆదరణ.. మంగళ వాయిద్యాలు, కర్పూర హారతులతో ఘన స్వాగతాలు.. పార్టీ శ్రేణుల సన్మానాలు, సత్కారాలు, జేజేలు మధ్యన సాగిన గడపగడపకు మహా పాదయాత్రకు పల్లె జనం నీరాజనాలు పలికారు. చంద్రగిరి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ జాబితాను అందించి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. హర్షిత్ రెడ్డి రాకతో ఆ ఇంటి సభ్యులు చిరునవ్వుతో ఆహ్వానిస్తూ సంక్షేమ సారథి వెంట నడుస్తూ మోహిత్ రెడ్డిని తప్పకుండా ఎమ్మెల్యేను చేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు తిరుగుతున్న క్రమంలో కొంత మంది మహిళలు హర్షిత్ రెడ్డిని ఇంటిలోనికి ఆహ్వానించగా కుటుంబీకులతో మమేకమై కష్టాలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేలా శ్రద్ధ తీసుకోవడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హర్షిత్ రెడ్డి రాక కోసం పెద్ద ఎత్తున జనం వేచి చూడటమే కాకుండా పూలపై నడిపించుకుని తీసుకు వెళ్లడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**గడప గడపలో సంక్షేమ వెలుగులు**

ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుకుందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించడమే కాకుండా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. జగనన్న తమ జీవితాల్లో వెలుగులు నింపితే ప్రాణాలు కాపాడింది మాత్రం చెవిరెడ్డేనని ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని, వాలంటీర్ల వ్యవస్థ వల్ల తమకు సకాలంలో పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని అత్యధిక శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### కేంద్ర ప్రభుత్వం పథకాలు సంపూర్ణ అమలు కోసమే వాడవాడలా వికసిత్ సంకల్ప యాత్ర

**- తిరుపతి జిల్లా బిజెపి నేత మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతొ శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధి శ్రీకాళహస్తి మండలం మేలచూరు, బ్రాహ్మణపల్లి, ఏర్పేడు మండలం పెనుమల్లం, రావిళ్ళ వారి కండ్రిగ పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ఈ ప్రోగ్రామ్ నియోజకవర్గం ఇంచార్జి సెంజిగరం వెంకటరమణయ్య ఇరువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ హయాంలో వివిధ రకాలు ప్రజల యొక్క అభ్యున్నతికి అన్ని రకాలు యొక్క కుటుంబాలు ఆర్థిక పరిస్థితి అభివృద్ధి కోసం, ప్రపంచంలో అతిపెద్ద దేశంగా మొదటి స్థానంలో నిలవాలని నరేంద్రమోదీ సంకల్పమే వికసిత్ భారత్ సంకల్ప యాత్రని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

### ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయండి

**-ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**



సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి చంద్రగిరి పోలీసులను అప్రమత్తం చేశారు. ఎన్నికల సందర్భంగా సమస్యాత్మ క ప్రాంతాలను గుర్తించి వాటిపై దృష్టి కేంద్రీకరించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని ఆయన పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు కేసులు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2022-2023 వ సంవత్సరం తో పోలిస్తే నేరశాతం 26 శాతం తగ్గిందని ఇందుకు కృషిచేసిన డి.ఎస్.పి డాక్టర్ యశ్వంత్, సిఐ కె. రాజశేఖర్ ను అభినందించారు. వారి పరస్పర సహకారంతో నేరశాతం తగ్గింది అన్నారు. అలాగే శాంతిభద్రతల విషయంలో కూడా ఎక్కడ మేజర్ సంఘటనలు జరగకుండా పటిష్టంగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు రానున్నాయని చంద్రగిరి నియోజకవర్గం రాజకీయంగా చాలా సున్నితమైన ప్రాంతం కావడంతో ఎన్నికలు, పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులైన మా నుంచి సబ్ డివిజనల్ అధికారి, సీఐ, కిందిస్థాయి సిబ్బంది అందరూ సమన్వయంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. పోలీస్ యాక్ట్ అమలుపరచి నోటిఫికేషన్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బైండోవర్ కేసులు ఎప్పటినుంచి తీసుకోవాలి, అనుమానిత వ్యక్తులు కదిలికలు గుర్తిస్తూ వారిని కట్టడి చేయాలని సూచించారు. ఇక్కడి సిబ్బంది కూడా సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు కితాబు ఇచ్చారు. ప్రమాదాలకు నివారణకు మా వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనదారులు పరిమిత వేగంతో వెళ్లి సురక్షితంగా గమ్యం చేరాలని తెలిపారు. డాబాల వద్ద భోజనాలకు వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు తమకు సమాచారం అందిందని అలాంటి పరిస్థితులు కూడా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. సివిల్ తగాదాల విషయంలో పోలీసుల పాత్ర ఉండదని ఈ విషయంలో గొడవలు తలెత్తకుండా రెవిన్యూ పరంగా పరిష్కరించుకోవాలని కోరారు. శాంతిభద్రతలు సందర్భంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. డి.ఎస్.పి డాక్టర్ టి.డి యశ్వంత్, సిఐ రాజశేఖర్, ఎస్ఐలు హిమబిందు, రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు కాణిపాకం ఆస్థాన మండపంలో ఉచిత వైద్య శిబిరం

**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపంలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తిరుపతి అస్టర్ నారాయణాద్రి అస్పెటల్, వాసన్ ఐ క్యార్ ఆస్పటల్ వంటి ఆస్పత్రి లు వారు సంయక్తముగా నిర్వహించ నున్న ఉచిత వైద్య శిబిరాన్ని పలు వురు భక్తులు,స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు ఒక ప్రకట న లొ తెలిపారు.

కాణిపాకం గణనాధుని సేవలో

## సినీ నటుడు గరుడ రామచంద్ర రాజు

**ఐరాల,(మేజర్ న్యూస్)**



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని సిని నటుడు గరుడ రామ చంద్ర రాజు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నా రు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్ర దాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, , అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు.